

ఒలంపిక్స్‌లో మెడల్స్ వచ్చేలా

## కోచింగ్ ఇవ్వండి

డీఆర్ఆర్ ఇండోర్ స్టేడియం పరిశీలన

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

వివరాలు 2లో

17వ వసంతంలోకి...
నేటి దినపత్రిక
సూర్య
ఎన్టీఆర్ - కృష్ణా
శనివారం 3 ఆగస్టు 2024
పేజీలు 8

# మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి





### జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జిల్లాలోని సంక్షేమ వసతి గృహాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. శుక్రవారం మధ్యాహ్నం ఆయన కలక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో సాంఘిక సంక్షేమం, వెనుకబడిన తరగతులు, గిరిజన సంక్షేమ, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ వసతి గృహాల్లో మౌలిక వసతులు, అడ్మిషన్లు, అమలు చేస్తున్న వివిధ ప్రభుత్వ పథకాలు, సమస్యలపై ఆయన సంబంధిత అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 2



# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం

**పుట్టిన బిడ్డకు చనుబాలుకు మించిన ఔషధం మరోకటి లేదు..**
**తల్లిదండ్రులు నమ్మకం కలిగేలా అంగన్‌వాడీలను తీర్చిదిద్ధుతాం..**
**ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీలలో మౌలిక వసతులు**
**జిల్లా కలెక్టర్ డా. జి. సృజన**

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** పుట్టిన నాటి నుండి తల్లి పాలు ఇవ్వడం బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరం అని చనుబాలుకు అవసరమైన ఔషదం మరోకటి లేదని తల్లిపాలుపై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలు నిర్వహిస్తున్నామని ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ప్రైవేట్ ప్లేస్కూల్స్‌కి ధీటుగా మౌలిక వసతులు కల్పించి మిగతా 2లో...

# స్టేడియాన్ని సిద్ధం చేయండి

**స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేయండి : జిల్లా కలెక్టర్ డా.జి.సృజన**



**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** రాష్ట్ర స్థాయి 78వ స్వాతంత్ర్య దినో త్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంను సర్వంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.జి.సృజన తెలిపారు. విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహించ నున్న 78వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ జి.సృజన శుక్రవారం స్టేడియంలో నిర్వహిస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన 78వ స్వాతంత్ర్య దినోత్సవ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర గవర్నర్ అబ్దుల్ నజీర్ తో పాటు రాష్ట్ర మంత్రులు ఉన్నతాధికారులు వేడుకలలో పాల్గొంటారన్నారు. స్వాతం త్ర్య వేడుకల నిర్వహణకు చేయవలసిన ఏర్పాట్లపై సంబంధిత అధికారులు దృష్టి పెట్టి త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. సుమారు ఆరు వేల మందికి పైగా విద్యార్థి విద్యార్థులు హాజరు కానున్నారని వారికి అవసరమైన అల్పహారం తాగునీరు అందించేలా విద్యా శాఖ అధికారులు చర్యలు తీసుకోవాన్నారు. ప్రాంగణంలో నిరంతర విద్యుత్ సరఫరా జరిగేలా విద్యుత్ శాఖాధికారులు జనరేటర్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్య శాఖ అత్యవసర మందులతో ప్రత్యేక మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వేడుకలను ప్రత్యేక్ష ప్రసారం చేయడంతో పాటు పబ్లిక్ అడ్రర్సింగ్ సిస్టమ్సను ఏర్పాటు చేయాలని సమాచార శాఖ అధికారులకు సూచించారు. పోలీస్, మున్సిపల్, రెవెన్యూ, ఆర్అండ్‌బి, ట్రాన్స్‌కో, ఫైర్, ఏపిఎస్ఆర్‌టిసి, మెడికల్ అండ్ హెల్త్, సివిల్ సంప్లయి, తదితర అధికారుల సమన్వయంతో ఎటువంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. సాధారణ పరిపాలన శాఖ విఐపిలకు వివిఐపిలకు ప్రోటోకాల్ ప్రకారం కేటాయించిన గ్యాలరీల వారిగా పాస్‌లను మంజూరు చేయాలన్నారు. ఏర్పాట్ల నిర్వహణలో ఎటువంటి సమస్యలు ఎదరైనా తక్షణమే తన దృష్టికి మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



## ఒలంపిక్స్‌లో మెడల్స్ వచ్చేలా కోచింగ్ ఇవ్వండి

**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** ఒలంపిక్స్‌లో విజయాలు సాధించేలా కోచింగ్ ఇవ్వాలని, క్రీడాకారులకు సకల సౌకర్యాలు విజయవాడ నగరపాలక సంస్థ ఎల్లప్పుడూ కల్పిస్తుందని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర శుక్రవారం ఉదయం ఎంజీ రోడ్ లో గల, డి ఆర్ ఆర్ ఇండోర్ స్టేడియం క్షేత్రస్థాయిలో పరిశీలించి అక్కడున్న కోచ్ తో అన్నారు. దండమూడి రాజగోపాల్ రావు స్టేడియంలో క్రీడాకారులకు క్రీడా నైపుణ్యం పెంచే వసతులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు, స్టేడియంలో అవసరమయ్యే మరమతులన్నీ, త్వరితిగతిన పూర్తి చేసి క్రీడాకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, నాణ్యతమైన కోచింగ్ ఇచ్చి ఒలంపిక్స్ లో విజయాలు సాధించే విధంగా వాళ్లలో ప్రేరణ పెంచాలని అన్నారు. దానికి అవసరమయ్యే వసతులు విజయవాడ నగరపాలక సంస్థ కల్పిస్తుందని అన్నారు. ఈ పర్యటనలో విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్రతో పాటు డీఎఫ్ఓ, డైరెక్టర్ ఆఫ్ స్పోర్ట్స్ ఇంచార్జ్ డి.మాల్యాద్రి, ఎస్ ఎఫ్ ఓ యం.రాజా, బ్యాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ శ్రీనివాస్ పాల్గొన్నారు.

## మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి పెట్టాలి



సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మరుగుదొడ్లు, సురక్షితమైన తాగునీరు, ఇతర వసతులపై అధికారులు దృష్టి సారించాలన్నారు. దివ్యాంగులకు చేతి కర్రలు, వినికిడి పరికరాలు, మూడు చక్రాల సైకిళ్ల పంపిణీపై ఆరా తీసి అధికారుల నుండి వివరాలను తెలుసుకున్నారు. బీసీ సంక్షేమ శాఖలో విధులు నిర్వర్తించేందుకు తీవ్రమైన సిబ్బంది కొరత ఉందని జిల్లా అధికారి కలెక్టర్కు తెలుపగా, దీనిపై సంబంధిత ప్రిన్సిపల్ సెక్రెటరీకి రాతపూర్వకంగా తెలియజేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి షేక్ షాహిద్ బాబు, బీసీ కార్పొరేషన్ ఈడీ కే శంకర్ రావు, బీసీ సంక్షేమ శాఖ అధికారి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి బి.ప్రకాష్ రావు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఏడీ వాడ్రేవు కామరాజు తదితరులు పాల్గొన్నారు.

## స్టేడియాన్ని సిద్దం చేయండి



తీసుకురావాలన్నారు. రిహార్సల్స్ నిర్వహించే నాటికి పూర్తి స్థాయి ఏర్పాట్లతో ప్రాంగణాన్ని సిద్దంగా ఉంచాలని జిల్లా కలెక్టర్ సృజన అధికారులను ఆదేశించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ హెచ్‌యం ధ్యాన చంద్ర, ఆర్‌డివో భవానిశంకర్, డిసిపిలు గౌతమీశాలి, ఏబిటీఎస్ ఉదయరాణి, కె చక్రవర్తి, ఎసిపి కె. దామెదరావు, సమాచార శాఖ రీజనల్ ఇంజనీర్ సి.వి.కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి యు. వెంకట సుబ్బారావు, ఆర్‌అండ్‌బి ఎస్ఇ వి.కె. విజయశ్రీ, డిఆర్‌డిఏ పిడి కె. శ్రీనివాసరావు, డియంఅండ్‌హెచ్‌వో యం. సుహాసిని, డిఐపిఆర్‌వో యు. సురేంద్రనాథ్, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, వియంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వి. శ్రీనివాస్, ఎస్టేట్ ఆఫీసర్ టి.శ్రీనివాస్, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం







(మొదటిపేజీ తరువాయి)

ప్రతి తల్లిదండ్రి తమ పిల్లలను అంగన్‌వాడీలో చేర్చేలా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న తల్లిపాల వారోత్సవాలలో భాగంగా శుక్రవారం జిల్లా కలెక్టర్ డా.జి.సృజన గుణదల క్రీస్తురాజుపురంలోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించిన అనంతరం గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి పోష్టికాహారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుట్టిన నాటి నుండే బిడ్డకు తల్లి చనుబాలును తప్పక అందించాలన్నారు. తల్లి పాలు బిడ్డకు అమృతంతో సమానమని రోగనిరోధక శక్తి అధికంగా ఉండే తల్లి పాలు బిడ్డ ఆరోగ్యానికి ఎంతో శ్రేయస్కరమన్నారు. తల్లిపాలపై అవగాహన కల్పించేందుకు వారోత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. నేటి సమాజంలో మహిళలు సౌందర్యం తగ్గుతుందనే అపోహతో పాటు బిడ్డలకు చనుబాలు ఇవ్వకుండా పోతపాలను పడుతున్నారన్నారు. పోత పాలు బిడ్డ ఆరోగ్యానికి శ్రేయస్కరం కాదన్నారు. తల్లిపాలలో ఉండే పోషకాలు తల్లి బిడ్డ ఎదుగుదలపై ప్రభావం చూపుతుందన్నారు. తల్లిపాలు మాత్రమే నవ జాత శిశువులకు అయోడిన్ పొందేందుకు ఏకైక మార్గమన్నారు. పుట్టిన బిడ్డకు మొదటి వెయ్యి రోజులు కీలకమని శిశువుల మెదడు, శారీరక అవయవాల అభివృద్ధికి అయోడిన్ ప్రధాన పాత్ర పోషిస్తుందన్నారు. శిశు మరణాలు, మెంటల్ రిటార్డేషన్, కుంగిపోయిన ఎదుగుదల ఎండిమిక్ గాయిటర్ హైపోథైరాయిడిజం మొదలైన వాటి ప్రమాదం నుండి తల్లిపాల ద్వారా మాత్రమే రక్షణ కల్పిస్తుందన్నారు. జిల్లాలో 1475 అంగన్‌వాడీల ద్వారా 10,251 మంది గర్భిణీలకు, 7,125 బాలింతలతో పాటు 7 నెలల నుండి 3 సంవత్సరాల వయస్సు గల 50,633 మంది చిన్నారులకు, 3 నుంచి 6 సంవత్సరాల వయస్సు కలిగిన 48,009 చిన్నారులకు సంపూర్ణ పోష్టికాహారంతో పాటు ఆటపాటలు విద్యాబుద్దులు నేర్పిస్తున్నట్లు ఆమె తెలిపారు.

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మహిళా శిశు సంక్షేమం అంగన్‌వాడీల నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ద పెట్టారన్నారు. ఆయన ఆలోచనలకు అనుగుణంగా ప్రైవేట్ నర్సరీ స్కూల్స్‌కి ధీటుగా అంగన్‌వాడీ కేంద్రాలలో అన్ని మౌలిక వసతులను కల్పించ డంతో పాటు మరింత ఆరోగ్యవంతమైన పోష్టికాహారాన్ని అందించాలన్న ఆలోచన చేస్తున్నామని జిల్లా కలెక్టర్ జి. సృజన తెలిపారు. జిల్లా మహిళ శిశు సంక్షేమ అధికారిణి జి.ఉమాదేవి మాట్లాడుతూ తల్లిపాలు విశిష్టతను చాటిచెప్పేందుకు వైద్యుల ద్వారా గర్భిణీలకు, బాలింతలకు అవగాహన కల్పించడం జిల్లా వ్యాప్తంగా నిర్వహించే వారోత్సవాలలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలలో ర్యాలీలు, గృహ సందర్శనలు, గర్భిణీలకు సాముహిక సీమంతాలు, పోష్టికాహార పంపిణీ, ఆరోగ్య పరీక్షలు, ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పిస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో మహిళ శిశు సంక్షేమ సిడిపివో జి. మంగమ్మ, సూ పర్‌వైజర్ రెహన, పిన్నమనేని సిద్దార్థ వైద్యాశాల మెడికల్ ఆఫీసర్ డా. పద్మజ చౌదరి, జూనియర్ మెడికల్ ఆఫీసర్ డా. మాదురి, డా. శశి, డా. దీప్తి, డా. శ్రీతేజ, సోషల్ వర్క్ నిస్సార్‌బేగం, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.





## మాస శివరాత్రి సందర్భంగా రుద్ర హోమం, మండప పూజ, గోపూజ







**వత్సవాయి ఆగష్టు 2 మేజర్ న్యూస్ :** మండలంలో లింగాల గ్రామంలో శివాలయంలో గ్రామ శ్రేయస్సు కోసం మాజీ శాసన మండలి సభ్యులు తొండపు దశరధ జనార్ధన్ కుటుంబ సభ్యులతో రుద్ర హోమం, మండప పూజ, గోపూజ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివాలయంలో ఈ పూజా కార్యక్రమాలు గ్రామ శ్రేయస్సు కోసమే అని గ్రామంలో అందరూ సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడిపంటలతో సంవృద్ధిగా ఉండాలని, ప్రజలందరూ చేతినిండా పనులుండాలని, గ్రామంలో ఉన్న ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యా లతో ఉండాలి అని ఈ పూజా కార్యక్రమాలు చేయడం జరిగిందన్నారు. అనంతరం పొట్టెత్తిన భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విక్షించారు.





## స్ఫూర్తినిచ్చిన మువన్నెల పతాకం

**కెయూ ఉపకులపతి ఆచార్య ఆర్.శ్రీనివాసరావు**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** కృష్ణాజిల్లా వాసి పింగళి వెంకయ్య రూపొందించిన మువన్నెల జాతీయ పతాకం మన దేశానికి విశ్వ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొచ్చిందని కృష్ణా విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ పతాకం రూపకర్త పింగళి వెంకయ్య 148వ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉపకులపతి ఆచార్య ఆర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ దేశ సమగ్రతను కాపాడడం, ప్రజల మధ్య సోదర భావం పెంపొందించే శక్తి జాతీయ పతాకం ద్వారా పొందుతామన్నారు. రెక్టార్ ఆచార్య ఎం వి బాసవేశ్వర్ రావు మాట్లాడుతూ బాబాసాహెబ్ డా అంబేద్కర్ రాసిన రాజ్యాంగం దేశాన్ని ఒక్క తాటి మీద నడిపిస్తుంటే, పింగళి వెంకయ్య రూపొందించిన జాతీయ పతాకం దేశ ప్రజలలో ఉత్సాహం నింపుతుందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా దేశానికి గుర్తింపు తెచ్చిన జాతీయ పతాకం ను రూపొందించిన వ్యక్తి ఈ జిల్లా వాసి కావడం అందరికీ గర్వకారణమన్నారు. ఇంజినీరింగ్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం బాబూరెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థులు భారీ జాతీయ పతాకం తో విశ్వవిద్యాలయం లో ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీ ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం కోటేశ్వరరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాంబాబు, ఎన్ ఎస్ ఎస్ విభాగం ప్రోగ్రామ్ అధికారులు గోపి, కవిత, సుజయ్ తదితరులు పాల్గొన్నారు.

## అవనిగడ్డలోని అమ్మవార్లకు ఆషాడ సారె సమర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** అవనిగడ్డలో వివిధ ఆలయాల్లో కొలువై ఉన్న అమ్మవార్లకు ఆషాడ సారె సమర్పించారు. శుక్రవారం ఆషాడ బహుళ త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకుని లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో లక్ష్మీ అమ్మవారికి, గీతామందిరంలోని రాజ్యలక్ష్మీ అమ్మవారికి, రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో రాజరాజేశ్వరి అమ్మవార్లకు భక్తి శ్రద్ధలతో మహిళా భక్తులు ఆషాడ సారె సమర్పించారు. మచిలీపట్నంకు చెందిన దేసు అన్నపూర్ణమ్మ( దేవుడమ్మ) ఆద్వర్యంలో భక్తులు మేళతాళాలతో, మంగళవాయిద్యాలతో ఊరేగింపుగా అమ్మవార్లకు సారె సమర్పించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పసుపు, కుంకుమ, చలిమిడి, చీర, సారు,11 రకాల మిఠాయిలతో సారె సమర్పించారు. ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని సామూహికంగా విష్ణు సహస్ర నామం, లలిత సహస్ర నామ సోత్ర పారాయణం చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.పి.పి తుంగల సుమతీదేవి పాల్గొనగా అర్చక స్వాములు దివి రఘు, దివి నరసింహామూర్తి తీర్ధప్రసాదాలను వితరణ చేశారు. గీతామందిరం కమిటీ ధర్మకర్త శ్రీహరిబాబు దంపతులు ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు.

## శ్రీ రాజరాజేశ్వరి అమ్మని శాకాంబరీ దేవి అలంకరణ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానము రాబర్ట్‌సన్ పేట మచిలీపట్నంలో శుక్రవారం ఆశాడ మాసం సారి, శాకాంబరీ దేవి అలంకరణలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారిని శాకాంబరీ దేవి అలంకరణ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాలకు అవసరమైన సేవలు అప్లోడ్ చేయాలి



**జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ**

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** విద్యాంజలి పోర్టల్‌లో పాఠశాలకు అవసరమైన సేవలు అప్లోడ్ చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యాధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ విద్యాశాఖ అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి పనుల పురోగతి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యాంజలి పోర్టల్ లో జిల్లాలోని అన్ని పాఠశాలలకు సంబంధించిన ఏమేమి అవసరాలు ఉన్నాయో అవన్నీ కూడా ప్రధానోపాధ్యాయుల ద్వారా అప్లోడ్ చేయాలన్నారు. అంతే కాకుండా ఆయా గ్రామాల్లో చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న పూర్వ విద్యార్థుల చిరునామాలు, ఫోన్ నెంబర్లు, ఈ -మెయిల్ అడ్రస్ లు అన్నీ కూడా సేకరించాలన్నారు. పూర్వ విద్యార్థుల ద్వారా ఆయా పాఠశాలలకు అవసరమైన వసతులు సేవలు సమకూర్చునేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా చేపట్టిన పోషకాహార పెరటి తోటలో పెంపక కార్యక్రమం 100 పాఠశాలలకు గాను 83 పాఠశాలల్లో ప్రారంభించడం శుభసూచకమని, మిగిలిన పాఠశాలల్లో కూడా సత్వరమే ప్రారంభించేందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రధానోపాధ్యాయులు అందరూ వారి పాఠశాలల రోజువారి పురోగతిని ఫోటోలు తీసి వాట్స్ అప్ గ్రూప్లో పంపాలన్నారు. నా మొక్క నా బాధ్యత పేరుతో చేపట్టిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా నాటిన ప్రతి మొక్కకు ఒక విద్యార్థి పేరు పెట్టి ఆ విద్యార్థికి ఆ మొక్కపైన ఆత్మీయబంధం కలిగే విధంగా చూడాలన్నారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం జిల్లాలో సజావుగా అమలయ్యేలా గట్టి చర్యలు చేపట్టాలన్నారు. మనబడి మన భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా ప్రతి పాఠశాలలోనూ మరుగుదొడ్లు, నీటి సౌకర్యం, విద్యుత్ సౌకర్యం,మంచినీటి సరఫరా సిబ్బందికి విద్యార్థులకు అవసరమైన ఫర్నిచర్, పాఠశాల మొత్తానికి రంగులు వేశారా లేదా నల్ల బోర్డులు, ఇంగ్లీష్ ల్యాబ్లు, ప్రహరీలు, వంటశాలలు, అదనపు తరగతులు ఉన్నాయా లేదా గమనించుకొని లేని వాటికి అవసరమైన ఏర్పాట్లు చేయాలన్నారు. పురోగతిలో ఉన్న పనులు పూర్తి చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో డి ఈ ఓ తహెరా సుల్తానా, సర్వ శిక్ష ఏ పి సి శ్రీరాములు నాయక్, ఆర్ఐ ఓ రవికుమార్, డిఐఈఓ పి.బి. సాల్మన్ రాజు ఉపవిద్యాధికారులు పద్మారాణి, శేఖర్ సింగ్ సర్వ శిక్ష సెక్టోరల్ అధికారులు సుభాని, రాంబాబు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చొరవతో పూడిక తీత పనులు వేగవంతం

**పూడిక తీత పనులు పరిశీలించిన జనసేన నేతలు**



**కోడూరు, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నార్త్ ఛానల్ విశ్వనాథపల్లి నుండి గబా వెళ్లే ఆరో నెంబర్ పంట కాలవ పూడికతీత పనులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ చొరవతో పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. జరుగుతున్న పనులను కోడూరు మండల జనసేన పార్టీ నేతలు పరిశీలించారు. ఈ సందర్భంగా పార్టీ నేతలు మాట్లాడుతూ సాగునీటి కోసం రైతంగం ఎక్కడా కూడా ఇబ్బంది పడకూడదని అనే ఉద్దేశంతో మండల పరిధిలోని అన్ని కాలవల్లో పూడికతీత పనులు వేగంగా జరుగుతున్నాయని అన్నారు. మండల పార్టీ అధ్యక్షులు మరే గంగయ్య, పిట్టలంక సర్పంచి కనకాల వెంకటేశ్వరరావు, మండల పార్టీ ఉపాధ్యక్షులు తోట సోమశేఖర రావు, కోడూరు టౌన్ పార్టీ అధ్యక్షులు కోట రాంబాబు, మాజీ ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు పోతబోయన కరుణ్ కుమార్, లయన్స్ క్లబ్ చైర్మన్ పూత బోయన సీతారత్న సాయిబాబు, జనసేన నేతల తోట దామోదర్ రావు, కోలా వెంకటేశ్వరరావు,మాజీ డిసి వైస్ చైర్మన్ కాగిత రామారావు, దాసరి నాంచారయ్య, పరిశె నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## నేతన్న విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించి అనుమతులివ్వండి



**పెడన, మేజర్ న్యూస్ :** చేనేత పరిశ్రమకు ప్రసిద్ధిగాంచిన పెడన పట్టణంలో నేతన్న విగ్రహా ప్రతిష్టకు స్థలం కేటాయించి అనుమతులు ఇవ్వాలని ఆల్ ఇండియా రివర్స్ ఫెడరేషన్ కృష్ణా జిల్లా కమిటీ తరపున స్థానిక ఎమ్మెల్యే కృష్ణ ప్రసాద్ ను కోరామని ఆ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఫణి కుమార్ అన్నారు. ఈ మేరకు తమ సభ్యులతో కలిసి ఎమ్మెల్యేకు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెడనపట్టణం చేనేత పరిశ్రమకు ఎంతో ప్రసిద్ధి చెందిందని జాతీయస్థాయిలో గుర్తింపు ఉన్న పట్టణంలో నేతన్న విగ్రహ ప్రతిష్టకు స్థలం కేటాయించి అనుమతులు ఇవ్వాలని కోరామన్నారు. తమ వినతిపై స్థానిక ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకు రాతి జనార్ధన రావు,తాళ్ల బాలాజీ, బళ్ళ సాంబశివరావు, తదితరులు ఉన్నారు.



## ఎన్డీఏ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం

**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్:** పటన శివారు పల్లగిరి సమీపంలో వేంచేసియున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయమునకు దిగువ (రెండవ పక్క) రహదారికి ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య నందిగామ పట్టణ కౌన్సిలర్లు, ఎన్డీఏ నేతలతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. శుక్రవారం కొబ్బరి కాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని గాలికి వదిలేసి కొండలు, గుట్టలు, గట్లను వారి ఆదాయ వనరులుగా మార్చుకొని అడ్డంగా దోచేశారని విమర్శించారు. ప్రజాభీష్టమైన కూటమి ప్రభుత్వం జనరంజక పాలనను అందించడమే లక్ష్యంగా అడుగులు వేస్తుందని, గత ప్రభుత్వ అవినీతి మరకలన్నింటిని కూకటి వేళ్ళతో సహా పెకలిస్తామని ఈ సందర్భంగా సౌమ్య తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు పాల్గొన్నారు.

## నందిగామ పట్టణంలో ఫ్రైడే డ్రై డే



**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ట్ వారి ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని 15 వార్డులో జరుగుచున్న ఫ్రైడే డ్రై డే కార్యక్రమములో ఇంచార్జ్ చైర్ పర్సన్ ఓర్సు లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కె హేమ మాలిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డులోని ఇంటింటికి తిరుగుతూ సీజనల్ వ్యాధుల గురించి, వర్షాకాలం దృష్టిలో వుంచుకొని తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలియజేశారు. ఇంటి పరిసరాలలో వున్నా వర్షపునీరు నిల్వ వున్నా బాటిల్స్, గిన్నెలను గుర్తించి హెల్త్ సెక్రటరీలు, సచివాలయ సిబ్బందితో వాటిని తొలగింపు చేయించారు. బ్రీడింగ్, మలేరియా, డెంగ్యూ వంటి సీజనల్ వ్యాధులు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహనా కల్పించారు. ఈ కార్యక్రమములో మెడికల్ సిబ్బంది, ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ సిబ్బంది, స్థానిక రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



రివర్ ఫ్రంట్ పార్క్‌ను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకురండి

రామలింగేశ్వర నగర్ ఎస్టీపీ నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయండి

విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర

కృష్ణలంక రిటైనింగ్ వాల్ దగ్గర

# డ్రైన్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి





**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** కృష్ణలంక రిటర్నింగ్ వాల్ దగ్గర, వర్షంపడిన, వాడుక నీరైనా బయటకు వెళ్లే దారి లేక మురుగునీరుగా మారు తోందని అక్కడ నివసిస్తున్న ప్రజలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యాన చంద్ర తన పరిశీలనలో ప్రజలను అడిగి తెలుసుకున్న సమస్యలలో ఒకటైన ఈ సమస్యకు శాశ్వత పరిష్కారముగా, డ్రైన్ నిర్మించుటకు అధికారు లకు ఆదేశాలు ఇవ్వగా, ఆ డ్రైన్ నిర్మాణ పనులను శుక్రవారం ఉదయం తన పర్యటనలో మ్యాప్ ఆధారంగా పరిశీలించి, నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఆహ్లాదకరమైన వాతావ రణం కల్పించడానికి ఏర్పాటు చేసిన కనకదుర్గ వారధి దగ్గర గల రివర్ ఫ్రెంట్ పార్కులో ఫెన్సింగ్ పనులను పూర్తి చేసి త్వరలో పూర్తిస్థాయిలో ప్రజ లకు అందుబాటులో తీసుకురావాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. రివర్ ఫ్రంట్ పార్క్ ప్రారంభం నుండి చివరి వరకు నడుస్తూ పార్క్‌లో అధికారులు తీసుకోవాల్సిన చర్యల పట్ల అధికారులకు సూచనలు చేశారు. తదుపరి రామలింగేశ్వర నగర్ ఎస్టిపి పరిశీలించి, వాటర్ ట్రీట్మెంట్ లో జరుగుతున్న ప్రాసెస్ ని పరిశీలించారు. అప్గ్రేడేషన్ లో పూర్తి కావాల్సిన పనులన్నీ త్వరగా పూర్తిచేసి, వాటర్ ట్రీట్మెంట్ ను మరింత మెరుగుపరచాలని అధికారులకు సూచనలు ఇచ్చారు. ఈ పర్యటనలు విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర తో పాటు అడిషనల్ కమిషనర్ ప్రాజెక్ట్ కే వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం ప్రభాకర్ రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు వెంకటేశ్వర రెడ్డి, జి సామ్రాజ్యం, తదితరులు పాల్గొన్నారు.

# దివిసీమలో ఘనంగా పింగళి జయంతి వేడుకలు






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** దివిసీమలో ఘనంగా జాతీయ పతాక రూపకర్త పింగళి వెంకయ్య జయంతి వేడుకలను నిర్వహించారు. గాంధీక్షేత్రంలో వందే మాతరం, భారతమాత ముద్దుబిడ్డ, త్రివర్ణ పతాక రూపశిల్పి పింగళి వెంకయ్య 148వ జయంతిని పురస్కరించుకుని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ పింగళి వెంకయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. పింగళి వెంకయ్య తెలుగువారు కావడం ప్రతి ఒక్కరికి గర్వకారణం అని భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో మన దేశానికి అంటూ ఒక జాతీయ పతాకం ఉండి తీరాలనే కృత నిశ్చయంతో మహాత్మాగాంధీని ఒప్పించి మన దేశానికి అద్భుతమైన తివర్ణ పతాకాన్ని అందించిన మహానీయుడు పింగళి వెంకయ్య అన్నాడు. స్వాతంత్ర్య పోరాటంతో పాటు విభిన్న రంగాల్లో భారతదేశానికి సేవలు అందించి బహుముఖ ప్రజ్ఞశాలిగా పింగళి వెంకయ్య ఖ్యాతి ఘటించారని, జాతీయ పతాక రూపకర్తగానే కాకుండా జపాన్ వెంకయ్యగా, పత్తి వెంకయ్యగా, వజ్రాల వెంకయ్యగా పింగళి అనేక రంగాల్లో రాణించి మన దేశానికి విశేష సేవలు అందించారన్నారు. పింగళి వెంకయ్య స్పూర్తితో ప్రతి భారతీయుడు జాతీయ పతాకంపై అచంచల విశ్వాసాన్ని, మహోన్నత గౌరవాన్ని కలిగి ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమలో ఎ.ఎం.సి మాజీ చైర్మన్ మండలి బాలవర్ధన్‌రావు, భావదేవరపల్లి సర్పంచ్ మండలి ఉదయ్ భాస్కర్, టిడిపి, జనసేన, బిజెపి నేతలు పాల్గొన్నారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పింగళి వెంకయ్య చిత్రపటానికి మాజీ ఎం.ఎల్.ఎ సింహాద్రి రమేష్ బాబు పూల మాలలు వేసి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. కృష్ణాజిల్లా భట్లపెనమర్రు గ్రామా నికి చెందిన నీయోగి బ్రాహ్మణ కుటుంబంలో 1876 ఆగష్టు 2 న జన్మించారని, మువ్వెన్నల రెపరెపలకు ప్రతి భారతీయుడు పులకించిపోతాడని, తివర్ణ పత కాన్ని 1916లో లక్నోలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ మహా సభల్లో ఎగరవేసారని వెంకయ్య ను మహోన్నత స్థానంలో తివర్ణ పతాకం నిలిపిందని పింగళి చరిత్ర బోదించడంతో పాటు గుర్రపు స్వారి, వ్యాయామం, సైనిక శిక్షణ ఇచ్చేవారని, ఇనాటి ఎన్.సి.సి శిక్షణ 110 ఏళ్ళ నాడు వెంకయ్య ఇచ్చేవారంటే వీరు నేటి యువతకు కావాల్సిన శిక్షణావిధానాన్ని ఊహించారంటే వీరి దూరదృష్టికి నిదర్శనం అన్నారు. జీవితాంతం నిరాడంబరంగా, నిజాయితీగా జీవించిన పింగళి కడపటి రోజులలో చేతిలో చిల్లి గవ్వకూడా లేకుండా దుర్భర దరిద్రాన్ని అనుభవిస్తూ 1963 జూలై 4 న కన్నుమూశారని, జాతీయ పతాకం ఎగిరే వరకు స్మరించుకోదలచిన ధన్య జీవి పింగళి వెంకయ్య అని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజవకర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పాత ఎడ్లంక మాజీ సర్పంచ్ సైకం బాబూ రావు, ఎం.పి.టి.సి తోట గణేష్, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రి కళాశాలలో పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ డాక్టర్ డి ఉమారాణి ఆద్వర్యంలో పింగళి చిత్రపటానికి నివాళ్ళు అర్పించి మాట్లాడారు. పింగళి జిల్లావాసి కావడం సంతోషకరం, అదృష్టం అని తివర్ణపతాకం గురించి అందులోని త్రివర్ణాల గురించి ప్రిన్సిపాల్ విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. చరిత్ర అధ్యాపకురాలు రాజ్యలక్ష్మి మాట్లాడుతూ పింగళి వెంకయ్య స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటిష్ వారి సైన్యంలో చేరి ఆ సైన్యంలో తెల్ల దొరలు వారి జాతీయ జెండాకు సెల్యూట్ చేయడం చూసి మన దేశానికి కూడా ఇలాంటి గుర్తింపు ఉండాలనే విధంగా జాతీయ జెండాను తయారుచేశారన్నారు. ఈ కార్యక్రమంలో అర్ధశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎ వీరకుమారి, భౌతికశాస్త్ర అధ్యాపకులు బి సంధ్య, బెస్ట్ వాలంటీర్ బచ్చు ఆదినారాయణరావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





## మరణించిన సిబ్బంది కుటుంబాలకు చెక్కులు అందజేత

**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వివిధ రకాల అనారోగ్య సమస్యలతో మరణిం చిన సిబ్బంది కుటుంబాలకు జిల్లా ఎస్పీ ఆర్.గంగాధరరావు చెక్కులను అం దజేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఆర్ గంగా ధరరావు శాఖ పరంగా వారి కుటుంబాలకు రావలసిన ప్రయోజనాలను చెక్కు రూపంలో వారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కుటుంబ స భ్యులతో మాట్లాడుతూ మరణించిన సిబ్బంది యొక్క సమాచారం తెలుసుకు న్నారు. వారు ఏ విధంగా మరణించింది, వారు మరణించిన నాటి నుండి కుటుంబ స్థితిగతులు, పిల్లల విద్యాభ్యాసం, ఇతర అంశాలను గూర్చి అడిగి తెలుసుకున్నారు. పోలీస్ శాఖలో పనిచేసే సిబ్బంది మరణించినప్పటికీ మీకు తోడుగా కృష్ణా జిల్లా పోలీస్ శాఖ ఉందని, మీకు ఏ సమస్య ఉన్న నేరుగా సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ ఎస్పి ఎస్‌వీడి ప్రసాద్, డిఎస్పి రమేష్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## మహనీయుల జీవితాలు

## మనకు ఆదర్శం కావాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** భారత జాతీయ పతాక రూపకర్త, స్వాతంత్ర సమరయోధుడు పింగళి వెంకయ్య జయంతిని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ శుక్రవారం కలెక్టరేట్లో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. పింగళి వెంకయ్య మన జిల్లా వాసి కావడం మనందరికీ గర్వకారణం అన్నారు. స్వాతంత్ర సమర యోధుడిగా, జాతీయ జెండా రూపశిల్పిగా పింగళి వెంకయ్య జీవితం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో ఇన్చార్జి శ్రీదేవి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఇంటర్మీడియట్ దశ కీలకం





కంచికచర్ల ఆగస్టు 2 మేజర్ న్యూస్ : విద్యార్థులకు ఇంటర్మీడియట్ చాలా కీలకమని నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ కళాశాల ఇంటర్ విద్యార్థులకు ఉచిత నోటు పుస్తకాలు, బ్యాగు, పాఠ్యపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో శుక్రవారం సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంటర్మీడియట్ దశలో విద్యార్థులు క్రమ శిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు విద్యార్థులు పుస్తకాలు కొనుగోలు చేయాలంటే అధిక ఖర్చులతోందని, ప్రభుత్వ కాలేజీల్లో చదువుకునే విద్యార్థులకు ఆర్థిక భారం లేకుండా ఉండాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని ఆమె అన్నారు. తమకు ఆర్థిక భారం లేకుండా ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, బ్యాగులను పంపిణీ చేయడం సంతోషంగా ఉందని విద్యార్థులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు దేశం పార్టీ అధ్యక్షుడు కోగంటి బాబు, తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ పుల్లగూర ప్రభాకర్ రావు, గుత్తా రత్నం, అల్లాడి కోటేశ్వరరావు, వేమా వెంకట్రావు, గుత్తా ఓంకార్, వేమా కిశోర్ కళాశాల ప్రిన్సిపాల్ షేక్ హఫీజ్ అహ్మద్, డి ఈ ఓ సివిఎస్ఎన్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## డ్రిల్లింగ్ ఖాజాకు ఘనసన్మానం

జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ ఖాజా సేవలు పలువురికి స్ఫూర్తిదాయకమని మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. సామినేని ఉదయభాను జన్మదిన వేడుకల్లో భాగంగా జగ్గయ్యపేటలో సొంత నిధులతో వివిధ సేవా కార్యక్రమాలు చేస్తున్న బాల సైదా సేవా సమితి అధ్యక్షులు షేక్ ఖాజాను విమలభాను ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను వారి సతీమణి ఫౌండేషన్ చైర్మన్ విమలభాను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ డ్రిల్లింగ్ పనులు చేస్తూ తనకు ఉన్న దానిలో పలువురికి సేవా కార్యక్రమాలు చేస్తూన్న ఖాజా సేవలు అభినందనీయమన్నారు. ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటుచేసి ఆపదలో ఉన్న వారికి ఆసుపత్రికి చేరుస్తూ ప్రాణాలు కాపాడుతున్నారని అన్నారు. వృద్ధులైన భవన నిర్మాణ కార్మికులకు సొంత నిధులతో పెన్షన్ ను అందిస్తున్నారని చెప్పారు. ఇలా అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ పలువురికి ఆదర్శంగా నిలవడం గొప్ప విశేషం అన్నారు.

## పచ్చని మొక్కలతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యం..!



కోదూరు మేజర్ న్యూస్ : పచ్చని మొక్కలు పెంచడంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవుతుందని కోదూరు ఎస్సై పి శిరీష అన్నారు. ఉల్లిపాలెం మండల పరిషత్ పాఠశాల ఉపాధ్యాయులు కే నాగభూషణం చేపట్టిన రోజుకి ఒక మొక్క నాటడం కార్యక్రమంలో శుక్రవారం కోదూరు ఎస్సై పాల్గొన్నారు. కోదూరు అవనిగడ్డ ప్రధాన రహదారి వెంబడి మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు కేసన ఆనంద్, దావు చక్రేష్, రాజబోయిన నవీన్, కడవకొల్లు మురళీధర్ నీలా రోహిత్ పాల్గొన్నారు.

## తల్లిపాలే చిన్నారులకు సంపూర్ణ మహారోగ్యం



జగ్గయ్యపేట మేజర్ న్యూస్ : పట్టణంలోని పెద్ద రామాలయం సమీపంలోని అంగన్వాడి కేంద్రంలో జరిగిన తల్లిపాల వారోత్సవాల సభలో ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు వ్యాధి నిరోధక శక్తిని పెంపొందిస్తుంది అన్నారు. తల్లిపాలతో బిడ్డ ఎదుగుదలకు, ఆరోగ్యానికి మంచి పోషణ లభిస్తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీలకు, బాలింతలకు, బాలికలకు ఆరోగ్యవంతమైన పౌష్టికాహారాన్ని ప్రభుత్వ పరంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా మంచి పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను అందిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్లు గొట్టే నాగరాజు, సంగెపు బుజ్జిబాబు, అధికారులు పాల్గొన్నారు.

## కంచికచర్ల తహసీల్దారుగా జాహ్నవి



కంచికచర్ల ఆగస్టు 2 మేజర్ న్యూస్ : స్థానిక తహసీల్దారుగా పి.జాహ్నవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈమె గతంలో విజయవాడ రూరల్ కార్యాలయంలో పని చేశారు. ఎన్నికల అనంతరం సాధారణ బదిలీలో భాగంగా స్థానిక కార్యాలయంలో బాధ్యతలు చేపట్టారు.

## శాఖాంబరి దేవిగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారు



కంచికచర్ల ఆగస్టు 2 మేజర్ న్యూస్ : స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం లో ఆషాఢ మాసం ఆఖరి శుక్రవారం పూజలు విశేషంగా నిర్వహించారు ఈ సందర్భంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మ వారిని వివిధ రకాల కూరగాయల అలంకరణ తో అమ్మవారు శాఖాంబరి దేవిగా దర్శనమిచ్చారు. అన్ని వ్యాపార వర్తక వాణిజ్య ల అభివృద్ధి, పాడి –పంటలు బాగా పండాలని అమ్మవారికి ఆలయ అర్చకులు శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళా భక్తులు లలితా సహస్రనామం, విష్ణు సహస్రనామ పారాయణం చేస్తూ జై వాసవి జై జై వాసవి అంటూ అమ్మవారి నామస్మరణ చేసారు. ఈకార్యక్రమంలో ఆర్య వైశ్య మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## పెన్షన్ పంపిణీలో జగ్గయ్యపేట మండలం ద్వితీయ స్థానం



జగ్గయ్యపేట ఆగస్టు 2 మేజర్ న్యూస్ : మండలంలో గురువారం పెన్షన్ పంపిణీ లో జిల్లా లోనే జగ్గయ్యపేట ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకుందని మండల ప్రజా పరిషత్ అధికారి ఎం.రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండ లంలో మొత్తం 10,338 పెన్షన్లు ఉండగా 10,282 పెన్షన్లు పంపిణీ చేయడం జరి గిందని అన్నారు. మిగతా 55 పెన్షన్ లలో 10 పెన్షన్ లు వారు మరణించగా మిగిలిన లబ్దిదారులు వేరే రాష్ట్రంలో ఉండటం వల్ల ఇవ్వలేక పోయమని తెలిపారు. వైద్యం నిమిత్తం బెంగళూరు వెళ్ళిన వారికి సచివాలయం సిబ్బంది అక్కడ కు వెళ్ళి పెన్షన్ ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ సందర్భంగా సచివాలయ సిబ్బంది కి అభినందనలు తెలపడం జరిగింది అని తెలిపారు. పెన్షన్ పంపిణీ పాల్గొన్న అన్ని ప్రభుత్వ రంగ సిబ్బంది కి ప్రత్యేక అభినందనలు మండల పరిషత్ తరుపున తెలిపారు.

## వసతి గృహమును తనిఖీ తనిఖీ చేసిన ఆర్డీఓ రవీంద్ర



నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్: రెవెన్యూ డివిజనల్ అధికారి ఏ. రవీంద్ర రావు పట్టణం లో వెనుకబడిన తరగతుల వసతి గృహములు, సోషల్ వెల్ఫేర్ వసతి గృహములను తనిఖీ చేశారుఈ కార్యక్రమంలో హాస్టల్‌లో గల విద్యార్థులతో హాస్టల్ సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు. హాస్టల్‌లో గల వసతులు, వారికి అందించే ఆహారము గురించి అడిగి తెలుసు కున్నారు. హాస్టల్ వార్డెన్ లకు హాస్టల్ యొక్క పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని తెలియజేశారు. అనంతరం పట్టణంలో బీసీ కాలనీలో ఎండియు వాహనం ద్వారా ఇచ్చే రేషన్ బియ్యంను తనిఖీ చేశారు. ఈ తనికిలో భాగంగా వాహనం దగ్గర గల కార్డుదారులతో చర్చించారు. ఎండియు వాహన దారులకు, డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్)కు రేషన్ బియ్యంను సకాలంలో ప్రజలకు అందించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ (సివిల్ సప్లైస్ ) రామ్మూర్తి రెడ్డి, నందిగామ రెవిన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో లు, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## తిరుపతమ్మ అమ్మ దేవస్థానం నూతన ఈవోగా లీలా కుమార్



పెనుగంచిప్రోలు ఆగస్టు2 మేజర్ న్యూస్ : జిల్లాలోనే ప్రసిద్ధి చెందిన దేవాలయాల్లో పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఒకటి. అమ్మవారి దేవస్థానానికి నూతన కార్యనిర్వహణ అధికారిగా డిప్యూటీ కమిషనర్ జి.వి.డి.ఎన్ లీలాకుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని సిబ్బంది తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. భక్తుల కోరిక మేరకు దేవాలయం లో అన్ని సదుపాయాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

## శాకాంబరి దేవిగా భువనేశ్వరి అమ్మవారు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : లక్ష్మీనారాయణ స్వామి వారి ఆలయంలో వేంచేసి ఉన్న భువనేశ్వరి అమ్మవారు శుక్రవారం ఆషాఢ మాసం సందర్భంగా శాకాంబరి దేవి అమ్మవారిగా విశిష్ట అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. 30 కిలోల బరువు గల పలు రకాల కూరగాయలతో అమ్మవారిని వైభవంగా అలంకరించారు. ఆలయ అర్చక స్వామి దివి రఘు ఆధ్వర్యంలో బాలకృష్ణమాచార్యులు, నరసింహచార్యులు అమ్మవారిని అలంకరించగా పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని విశేష పూజలు, అర్చనలు నిర్వహించారు. భక్తులు భజనలు, సంకీర్తనలు నిర్వహించగా, అర్చక స్వాములు తీర్థప్రసాదాలను వితరణ చేశారు. ఆలయ ధర్మకర్త పోతరాజు భాస్కరరావు ఆలయ క్యానిర్వాహణాధికారి యార్లగడ్డ శ్రీనివాసరావులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## కళాశాల క్రీడా మైదానంలో పిచ్చి మొక్కలు తొలగింపు



అవనిగడ్డ మేజర్ న్యూస్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో పిచ్చి మొక్కలను, ముళ్ళకంపను, పుట్టలను తొలగించి శుభ్రం చేశారు. జాతీయ సేవా పథకం కో ఆర్డినేటర్ అన్నపరెడ్డి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ సేవా పథకం ప్రత్యేక క్యాంప్‌ను ఏర్పాటు చేసి ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనాల పక్కన క్రీడా మైదానంలో ఉన్న చెత్త, ముళ్ళకంపలను, పుట్టలను తొలగించి శుభ్రం చేశారు. విద్యార్థి దశ నుండే సేవను లక్ష్యంగా చేసుకుని సేవను అలవరుచుకోవడం కోసం జాతీయ సేవా పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని పలువురు అధ్యాపకులు పేర్కొన్నారు. సాయంత్రం కాళాశాలలో ప్రిన్సిపాల్ పి రేఖారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎం.ఎల్.ఎ మండలి బుద్ధప్రసాద్ పాల్గొని విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేసి మాట్లాడారు.

# బీజేపీ సీనియర్ నాయకురాలు కొడాలి అపర్ణ అనారోగ్యంతో మృతి

## నేడు అంత్యక్రియలలో పాల్గొననున్న బీజేపీ నాయకులు



**జగ్గయ్యపేట మేజర్ న్యూస్ :** బీజేపీ సీనియర్ నాయకురాలు జిల్లా బీజేపీ మహిళామోర్చా మాజీ ప్రదాన కార్యదర్శి, రాష్ట్ర బీజేపీ మాజీ కార్యవర్గ సభ్యురాలు, కేంద్ర ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యురాలు కొడాలి అపర్ణ శుక్రవారం స్వర్గస్తులయనారు.. పట్టణంలో ప్రఖ్యాత వైద్యులు కీ.శే. కొడాలి నాగేశ్వరరావు నాలగవ కోడలయన అపర్ణ గత 15 సంవత్సరాలనుండి బీజేపీ లో క్రియశీలకంగా పనిచేస్తూ రాష్ట్ర బీజేపీ నాయకుల మన్నలను పొందినది.రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా పర్యటించి మహిళలను పార్టీకి అకర్షితులను చేసె వారు. వీరి భర్త కొడాలి మల్లికార్జున ప్రసాద్ కుడా జగ్గయ్యపేట బీజేపీ అధ్యక్షులుగా పనిచేసారు. జిల్లా బీజేపీ ఇంటెలెక్చువల్ సెల్ కన్వినరుగా పనిచేస్తున్నారు. అపర్ణ పట్టణ బ్రహ్మణ సంఘ మహిళా అధ్యక్షురాలుగా విశిష్ఠ సేవలను అందిస్తున్నారు.. గత కొద్ది నెలల నుండి అనారోగ్యంతో బాదపడుతూ హైద్రాబాద్ లో చికిత్స పొందుతూ నేటిఉదయం తుది శ్వాస విడిచారు. వారి మరణం పార్టీకి తీరనిలోటు, వారికుటుంబ సభ్యులు ఈ విషాదంనుండి కొలుకొవాలని భగవంతుని ప్రార్దిస్తున్నాము. వారి మరణం పట్ల జగ్గయ్యపేట అసెంబ్లీ నియోజకవర్గం పార్టీ ప్రగాడ సానుభూతి ని ప్రకటిస్తుంది.

వారి మరణం బీజేపీ పార్టీ కి తీరనిలోటని నాయకులు పేర్కొన్నారు. జగ్గయ్యపేట అసెంబ్లీ బీజేపీ జిల్లా కోర్ కమిటీ మెంబర్ కీసర రాంబాబు, జిల్లా ప్రదాన కార్యదర్శి అన్నెపాగ శ్రీకాంత్, అసెంబ్లీ కన్వీనర్ మన్నె శ్రీనివాసరావు, అసెంబ్లీ కో కన్వీనర్ బొడ్డు మల్లిఖార్జునరావు, జిల్లా ఓ బి సి ప్రదాన కార్యదర్శి కల్లూరి శ్రీవాణి, జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు కాకాని వెంకటేశ్వరరావు, పట్టణ అధ్యక్షుడు గోలి రాఘవ, వత్సవాయి మండల అధ్యక్షుడు పాపినేని వీరబాబు, మండల అధ్యక్షుడు చేపూరి వెంకటాచారి, పెనుగంచిప్రోలు మండల అధ్యక్షుడు గణపవరపు అప్పారావు, నందిగామ(జగ్గయ్యపేట)రూరల్ మండల అధ్యక్షుడు కోవెలమూడి వెంకటేశ్వరరావు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



**గన్నవరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా బోధనలతోపాటు నాణ్యమైన ఆహారం అందించాలని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. ఈ రోజు మధ్యాహ్నం విజయవాడ రూరల్ మండలంలోని ఎనికేపాడు గ్రామంలో గల ప్రభుత్వ మండల పరిషత్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలను సందర్శించి విద్యార్థుల సామర్థ్యాలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలోని రికార్డులను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థుల నోటు పుస్తకాలను పరిశీలించారు. విద్యార్థులకు మెరుగైన విద్యతోపాటు, నాణ్యమైన ఆహారం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా పిల్లలకు అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించి తగు సూచనలు సలహాలు అందజేశారు. పాఠశాలలో అవసరమైన మరమ్మతులు చేపట్టేందుకు కావలసిన నిధులు విడుదల చేసి విద్యార్థులకు శుద్ధమైన తాగునీరు అందజేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## బెంగళూరుకు రెండు నూతన బస్సు సర్వీసులు



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజివీడు డిపో నుండి డిమాండు ఉన్న రూట్లలో అదనపు బస్సు సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యంతో మాట్లాడి ఏర్పాటుకు కృషి చేస్తానని రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖా మంత్రి కొలుసు పార్థ సారథి చెప్పారు. స్థానిక నూజివీడు బస్సు డిపోలో నూజివీడు నుండి బెం గళూరుకు రెండు నూతన బస్సు సర్వీసులను శుక్రవారం మంత్రి ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ నూజివీడు నుండి హైదరాబాద్, వైజాగ్, శ్రీకాకుళం వంటి దూర ప్రాంతాలకు బస్సు సర్వీసులు కావాలని ప్రజలు కోరుతున్నారని, త్వరలో ఆయా ప్రాంతాలకు బస్సు సర్వీసులు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. ప్రైవేట్ బస్సులతో పోటీగా ఆర్టీసీ బస్సు సర్వీసులను నడిపేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. అదేవిధంగా నూజివీడు బస్సు స్టాండులో ప్రయాణీకులకు మరిన్ని సదుపా యాలు అందిస్తామన్నారు. నూజివీడు ప్రాంతంలో మామిడి, మొక్కజొన్న, ఉద్యాన పంటల మార్కెటింగ్ సదుపాయం నిమిత్తం సుదూర ప్రాంతాలకు మార్కెటింగ్ సౌకర్యం ఉన్న ప్రాంతాలకు కూడా రవాణా సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలపై మంత్రి మాట్లాడుతూ యాజమాన్యంతో మాట్లాడి పరిష్కరించదగిన సమస్యలపై చర్చిస్తామన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకంపై మంత్రి మాట్లాడుతూ ఈ పథకానికి సంబంధించి విధివిధానాలు రూపుదిద్దుకుంటున్నాయన్నారు. ఎప్పటి ప్రారంభించాలనే అంశంపై నిర్ణయం తీసుకుంటామని, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ పథకం ఖచ్చితంగా అమలు చేస్తామని మంత్రి చెప్పారు. అనంతరం నూతనంగా ప్రారంభించిన బస్సును మంత్రి స్వయంగా నడిపారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభు దయ వలనే నేను మంత్రినయ్యా



**నూజివీడు, మేజర్ న్యూస్:** నూజి వీడు ఆర్సిఎం చర్చి ఆవరణంలో చర్చి ఫాథర్ జయరాజు ఆధ్వర్యం లో నియోజకవర్గ చర్చి ఫాథర్స్, సిస్టర్స్, స్థానిక హాస్టల్ ప్రిన్సిపా ల్స్, సంఘ సభ్యులు రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారథిని ఘనంగా సత్కరిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నాకు మొదటి నుండి దైవభక్తి ఎక్కువని, మా అమ్మమ్మ కూడా ప్రభువుని నమ్ముకుందని మంత్రి అన్నారు. ప్రభు దయ, కరుణా కటాక్షము వలనే నేను మంత్రినయ్యానని ఆయన తెలియజేసారు. ఎన్నికల ముందు నామినేషన్ వేసే ముందుగా చర్చికి వచ్చి స్వయంగా ప్రార్థన చేసుకొని నామి నేషన్ వేశానని తద్వారా ఆ ప్రభుని దయవలనే ఎన్నికల్లో విజయం సాధించి మంత్రినయ్యానని తెలిపారు. ఏసుప్రభు ప్రేమ, దయ, కరుణ, జాలి, ఎదుటి వారిని ప్రేమించే గొప్ప లక్షణాలు ఉన్న ప్రభువని, శత్రువును కూడా ప్రేమిం చే గొప్ప గుణం ఉన్న దేవుడని అన్నారు. ఆయన దీవెనలు రాష్ట్ర, జిల్లా, ని యోజకవర్గ ప్రజలపై ఉండాలని దాని ద్వారా ప్రజలంతా సుఖ సంతోషాలతో, ఆరోగ్యంగా ఉండాలని ఆ ప్రభువుని ప్రార్థించినట్లు తెలిపారు. అలాగే ఫాథర్స్ అందరూ కూడా నా గురించి రాష్ట్ర ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం ప్రార్థన చేయాలని మంత్రి కోరారు. ఫాథర్ జయరాజు మాట్లాడుతూ మీ రాకతో నూ జివీడు నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని, మీ యొక్క మంచి మనసుతో అడగగానే టెలివిషన్ ఏర్పాటు చేశారని అలాగే మా స్కూల్స్, కళా శాలలు చిన్న చిన్న సమస్యలను తీరుస్తారని ఆశిస్తున్నట్లు ఫాథర్ తెలియ జేసారు. ఈ కార్యక్రమంలో ఫాథర్స్, సిస్టర్స్, కళాశాలలు ప్రిన్సిపాల్స్, స్థానిక సంఘసభ్యులు ఇళయరాజా, రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కార్పొరేటర్లు



విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ : నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర ఐఏఎస్ ను శుక్రవారం ఉదయం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో గల కమిషనర్ ఛాంబర్లో వైసిపి ఫ్లోర్ లీడర్ వెంకట సత్యనారాయణ, కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలిసి, తమ తమ వార్డులోని సమస్యలను కమిషనర్ కి తెలిపారు.

## 3 వేల మంది భక్తులకు అన్నసంతర్పణ



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రాచీన శివాలయంగా పేరొందిన రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో 3 వేల మంది భక్తులకు అన్న సంతర్పణ నిర్వహించారు. అన్నదాన కమిటీ ఆద్వర్యంలో శుక్రవారం మాసశివ రాత్రిని పురస్కరించుకుని శ్రీ రాజరాజేశ్వరి సహిత రాజశేఖర స్వామి వారి దేవస్థానంలో వేకువజామునే స్వామి వారికి పంచామృతాలతో అభిషేకాలు నిర్వహించి స్వామి వారిని అన్నాభిషేకంలో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వార్లను దర్శించుకుని సామూహికంగా లింగాష్టకం పారాయణం చేసి, స్వామి వారి తీర్థప్రసాదాలు స్వీకరించి రాజరాజేశ్వరి అమ్మవారికి కుంకుమ పూజలు పెద్ద ఎత్తున నిర్వహించారు. స్వామి వార్లకు అభిషేకాలు, అర్చనలు అనంతరం విశేషంగా ఆలయ అర్చకులు ఘంటశాల సంతోష్ పవన్ కుమార్ శర్మ అలంకరించారు. ఈ మాసశివరాత్రి సందర్భంగా ప్రతి నెల నిర్వహించే అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా అన్నదాన కమిటీ ఆద్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేయగా 3 వేల మంది భక్తులకు పైగా పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.

## పంచాయితీ పరిధిలో ముమ్మరంగా శానిటేషన్ పనులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** పంచాయితీ పరిధిలో ముమ్మరంగా శానిటేషన్ పనులను పంచాయితీ కార్యదర్శి తోట శ్రీనివాసరావు ఆద్వర్యంలో నిర్వహిస్తున్నారు. శుక్రవారం మండలీనగర్, సింహాద్రి కాలనీ, సీతాయలంక ప్రాంతాల్లో మురుగు గుంటలలోని నీటిని బయటకు మళ్ళించి సున్నం, బ్లీచింగ్ చల్లి దోమల నివారణకు మందును పిచికారి చేశారు. శానిటేషన్ పనులు పంచాయితీ సిబ్బంది ముమ్మరంగా చేయడంతో డయేరియా నియంత్రించవచ్చని, ఈ విధంగా ప్రతి నెల క్రమం తప్పకుండా శానిటేషన్ పనులు నిర్వహిస్తే గ్రామంలో దోమల బెడద కూడా తగ్గుతుందని పలువురు పేర్కొన్నారు. డయేరియా రాకుండా గ్రామంలో ముందస్తు చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్ ఇటీవల సూచనలు చేయడంతో మండలి సూచనల మేరకు ఇన్‌చార్జ్ ఈఓపిఆర్‌డి కమ్మిలి బాల సుందరి, సర్పంచ్ గొరుముచ్చు ఉమా పనులను పర్యవేక్షించారు.

## రూ.20 కోట్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు మంజూరు

### సమస్య తీవ్రత ఉన్న ప్రతి గ్రామంలో రోడ్లు, డ్రైనేజీలు అభివృద్ధి చేస్తాం : ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు



**గన్నవరం, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గంలోని గ్రామాల అభివృద్ధికి రూ. 20 కోట్ల మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం నిధులు మంజూరైనట్లు గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నిధుల సద్వినియోగంపై ఆర్.డబ్ల్యూ.యస్, పంచాయతీ రాజ్ అధికారులతో యార్లగడ్డ వెంకట్రావు శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో సమావేశం అయ్యారు. ప్రాధాన్యతల వారీగా విజయవాడ రూరల్, గన్నవరం, బాపులపాడు, ఉంగుటూరు మండలాల పరిధిలోని గ్రామాల్లో సిసి రోడ్లు, సిసి డ్రైనేజీల అభివృద్ధికి పూర్తిస్థాయిలో అంచనాలు రూపొందించాలని, అధికారులను ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు ఆదే శించారు. ముఖ్యంగా ముంపు కాలనీల్లో డ్రైనేజీ వ్యవస్థను అభివృద్ధి చేయడా నికి ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే యార్లగడ్డవెంకట్రావు అధికారులకు సూ చనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ డీఈ, ఆర్.డబ్ల్యూ.ఎస్ డీఈలు, నాలుగు మండలాల యమ్.పి.డి.ఓలు, ఈఓ ఆర్‌డిలు, గన్నవరం నియోజకవర్గ పరిధిలోని ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ ఏఈలు పాల్గొన్నారు.

# మహాజననేత మందా కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితం

## ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు





**విజయవాడ తూర్పు, మేజర్ న్యూస్ :** క్రీస్తు రాజపురంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ విజయోత్సవ సంబరాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విజయవాడ తూర్పు నియోజకవర్గం శాసనసభ్యులు గద్దె రామ్మోహన్ రావు ముఖ్య అతిథులుగా విచ్చేశారు. ఆయన డాక్టర్.బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్, మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్స్ పంచారు. అనంతరం పేరెల్లి ఎంఆర్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎలీషా మాదిగ మాట్లాడుతూ మంద కృష్ణ మాదిగ రిజర్వేషన్ల వర్గీకరనే లక్ష్యంగా వెన్ను చూపని 30 ఏళ్ల ఆయన సుదీర్ఘ పోరాట పటిమ గణనీయమని అన్నారు. ఆనాడు 1999 లో వర్గీకరణ జరిగే సమయానికి రామ్మోహన్ రావు శాసనసభ్యులుగా, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నారు. మరలా ఇప్పుడు రామ్మోహన్ శాసనసభ్యులుగా, నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో సుప్రీంకోర్టు వర్గీకరణకు అనుకూలంగా తీర్పునివ్వడం హర్షణీయ అంశం అని అన్నారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ఆయన స్వాగతిస్తున్నాను అలాగే తెలుగుదేశం పార్టీ అధినేత ఆంధ్రప్రదేశ్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వర్గీకరణ సామాజిక న్యాయం కనుక గతంలో చేసిన చరిత్ర ఉంది మరలా కచ్చితంగా చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమానికి మామిడి రాంబాబు, దేవానందం, జై బాబు, సొంగ సంజయ్ వర్మ, తదితరులు పాల్గొన్నారు.

# చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిది

## సిల్క్ ఇండియా హ్యాండ్లూమ్ ఎక్స్‌పోను ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనురాధ





**విజయవాడ, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** దేశీ కళా అతెంటిక్ లూమ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'సిల్క్ ఇండియా ఎక్స్‌పో 2024' ను ఎంజీ రోడ్‌లోని శ్రీ శేష సాయి కళ్యాణ వేదికలో మాజీ జెడ్పీ చైర్ పర్సన గద్దె అనురాధ లాంఛనంగా ప్రారంభించారు. ఈ ఎక్స్‌పో ఈ నెల 2 నుంచి 7వ తేదీ వరకు కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చేనేతకారుల శ్రమ వెలకట్టలేనిదన్నారు. ఈ సిల్క్ ఆఫ్ ఇండియా హ్యాండ్లూమ్ ఎగ్జిబిషన్ లాంచ్ చేయడం సంతోషంగా ఉందన్నారు. మన దేశానికి వస్త్ర ఉత్పత్తిలో సుదీర్ఘమైన, విశిష్టమైన చరిత్ర ఉందని తెలిపారు. మన సాంస్కృతిక ఫాబ్రిక్ లో చేనేతకు ప్రత్యేక స్థానం కలదన్నారు. కళాకారులు నేసిన ప్రతి దారం సంప్రదాయం, నైపుణ్యం, అంకితభావాన్ని చెబుతుందన్నారు. తరతరాలుగా ఈ పురాతన పద్ధతులను భద్రపరిచిన మన హస్తకళాకారుల శాశ్వత వారసత్వానికి ఇది నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పో ఆర్గనైజర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ సిల్క్ ఇండియా ఎగ్జిబిషన్ నిర్వహించే ప్రాంతం అంతటా 50 పైగా మాస్టర్ వీవర్ల నుంచి చేతితో నేసిన వస్త్రాలు, సంప్రదాయ చేతిపనుల అసాధారణ ప్రదర్శనతో సందర్శకులను అబ్బురపరిచేలా ఏర్పాటు చేయబడిందని తెలిపారు. చీరలు, స్కార్ఫ్‌లు, బట్టలు, గృహ వస్త్రాలు సహా అనేక రకాల చేనేత ఉత్పత్తులను కలవన్నారు.

ఇవన్నీ సాంప్రదాయ పద్ధతులను ఉపయోగించి నైపుణ్యం కలిగిన నేత కార్మికులు రూపొందించారని చెప్పారు. ఇరవై పైగా రాష్ట్రాల నుంచి బనారసి చీర, భాగల్‌పురి సిల్క్, బెంగుళూరు సిల్క్, చెన్నై సిల్క్, మైసూర్ సిల్క్, ధర్మవరం, పోచంపల్లి, జమ్దానీ, లెనిన్ కాటన్, టస్సార్, విష్ణుపురి సిల్క్, డ్రెస్ మెటీరియల్, చందేరి, ఆభరణాలు మొదలైన వాటిలో తమ కళను ప్రదర్శిస్తున్నారని తెలిపారు. మరిన్ని వివరాల కోసం దయచేసి సంప్రదించండి బీకాన్ రిలేషన్స్: 9494678007

# జాతీయ పతాక రూపకర్తకు ఘన నివాళులర్పించిన దాసరి సత్యం





**పెడన, మేజర్ న్యూస్ :** భారతీయుల హృదయనాదం- జాతిఐక్యతకు, ఔన్న త్యానికి ప్రతీక - ఉప్పొంగే జాతీయభావానికి ప్రేరణ- భారతస్వాతంత్ర్యోద్య మంలో పాల్గొన్న వారికి ఉత్తేజంకలిగించిన జాతీయపతాకం రూపశిల్పి దేశ భక్తిపరాయణుడు స్వాతంత్ర్యసమరయోధుడు పింగళి వెంకయ్య అని జనసేన ఏపీ ఎన్నికల కోకన్వీనర్ దాసరి సత్యనారాయణ అన్నారు. ఈ మేరకు స్థానిక బస్టాండ్ సమీపంలో గల మహాత్మా గాంధీ షాపింగ్ కాంప్లెక్స్ వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తొలుత మహాత్మా గాంధీ విగ్రహానికి, బాబాసాహె బ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అ ర్పించి కార్యక్రమాన్ని చేశారు. అనంతరం దాసరి మాట్లాడుతూ నిరాడంబరుడు-నిస్వార్థపరుడు ఐన పింగళివెంకయ్య జన్మదినం-ఆగస్టు2వతారీఖు అవటం ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగిందని తెలిపారు. దేశం మొత్తం గర్వించదగ్గ వ్యక్తి మన ప్రాంత వాసి అవటం మనం చేసుకున్న పుణ్యమని తెలిపారు. తదుపరి ఆయన ఔన్నత్యాన్ని గురించి ఆయన చేసిన సేవలు గురించి స్వాతంత్ర పోరాటాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యురాలు మట్ట శివ పావని,మట్టా నాని, చిగురు కొండయ్య, ముదినేని రామకృష్ణ, బాకీ నాని, షఫీ,వరదు రాము, అంజి బాబు, కిరణ్, నవీన్, పాండురంగారావు, బత్తిన రమేష్, జన సైనికులు తదితరులు ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీర్పు సంతోషకరం

### వర్గీకరణతో సమాన అవకాశాలు : ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఆగస్టు 2, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం ప్రభుత్వం అన్ని తరగతులకూ సమన్యాయం జరగాలని 1996లో జస్టిస్ రామచంద్రరాజు కమిషన్ వేసి దేశంలోనే మొదటిసారి ఎస్‌సి వర్గీకరణపై ముందడగు వేసిందని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య తెలిపారు. సామాజిక న్యాయం గెలవాలనేది టిడిపి సిద్ధాంతమని, అత్యంత నిరుపేదలకు ఫలాలు అందించేందుకు వర్గీకరణ ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. 30 ఏళ్ల కిందటే చంద్రబాబు సామాజిక న్యాయాన్ని అమలు చేశారని లోకేశ్ వెల్లడించారు. రాష్ట్రపతి ఆర్డినెన్స్ ద్వారా వర్గీకరణ అమలు చేయడం వల్ల అనేక మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయని వివరించారు. అన్ని తరగతులకూ సమన్యాయం జరగాలని వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ చేసిన పోరాటానికి నరేంద్ర మోడీ, చంద్రబాబు అండగా నిలిచారన్నారు. దళితులు ఐక్యంగా వుండి అభివృద్ధి సాధించాలని, ఆర్థికంగా సామాజికంగా వారి జీవితాల్లో వెలుగులు రావాలని ఆకాంక్షించారు.

## డా.సతీష్ రెడ్డిని స్ఫూర్తిగా తీసుకోవాలి

### అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్



**కోడూరు, మేజర్ న్యూస్ :** కోడూరు మారుమూల గ్రామం నుంచి అంతరిక్ష పరిశోధకునిగా ఎదిగిన భారత రక్షణ శాస్త్రవేత్త డాక్టర్ సతీష్ రెడ్డిని గ్రామీణ విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అన్నారు. కోడూరు మండలం మాచవరం ఎంపీపీ స్కూల్లో పేద విద్యార్థులకు పుప్పాల నరసింహారావు - పుష్ప లీలావతి జ్ఞాపకార్థం వారి కుమారులు లండన్ నివాసి పుప్పాల ధనుంజయరావు, అమెరికా వాసి పుప్పాల నరేష్ ఆర్థిక సహాయంతో ప్రముఖ రంగస్థల కళాకారులు పుప్పాల వీరాంజనేయులు ప్రోత్సాహంతో రూ.35వేలు విలువ కలిగిన నోట్ బుక్స్, విద్యా సామాగ్రి పంపిణీ కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖండాంతరాల్లో స్థిరపడిన ధనుంజయరావు, నరేష్ ప్రతి ఏటా పేద విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తుండటం ఆదర్శనీయమన్నారు.



17వసంతాల 'సూర్య' మహాయజ్ఞంలో 'సూర్య' అక్షర సైనికుల భాగస్వామ్యంతో అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ ప్రస్థానంలో సూర్యాక్షరంతో మమేకమైన 'సూర్య' కుటుంబ సభ్యులందరికీ అక్షర నమస్సులు. మాకు తోడుగా నిలుస్తున్న పాఠకులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పేరుపేరున కృతజ్ఞతాభివందనాలు.

ఇట్లు
ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో
ఫోన్ : 9642 980 999